



# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 28-07-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


రైతులు ఫిర్యాదులు చేసినా స్పందన కరువు.. విచారణకు వెనుకడుగు వేస్తున్నారంటూ ఆరోపణలు






### భూ రికార్డుల మార్పిడి పై రెవెన్యూ అధికారుల

# మౌనం ఎందుకు?

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి):** మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ రికార్డుల మార్పిడి వ్యవహారంపై రెవెన్యూ అధికారులు మౌనం పాటిస్తున్నారని ఫిరోజ్‌నగర్ గ్రామానికి చెందిన రైతులు ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల కథనం ప్రకారం, రెవెన్యూ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాల్లో భూములపై కబ్జా, పట్టాదారుల వివరాలను పరిశీలించి పహానీలలో నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే కొందరు ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నాగిళ్ల గ్రామ భూ రికార్డుల్లో ఉన్న అసలు పేర్లను తొలగించి, తమకు అనుకూలంగా కొత్త పేర్లు నమోదు చేశారని ఆరోపిస్తున్నారు.ఫిరోజ్‌నగర్ గ్రామానికి చెందిన సుమారు 180.3 ఎకరాల ఇనాం భూమికి సంబంధించిన భూ రికార్డులు ట్యాంపరింగ్‌కు గురయ్యాయని రైతులు ఆరోపిస్తూ, ఈ విషయమై ఇబ్రహీంపట్నం ఆర్డీఓకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమగ్ర విచారణ చేపట్టలేదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో విచారణకు అధికారులు వెనుకడుగు వేయడం పలు అనుమానాలకు తావిస్తోందని రైతులు అంటున్నారు.ఈ అంశంపై ఆధారాలతో సహా పలు దినపత్రికల్లో వార్తలు ప్రచురితమైనప్పటికీ రెవెన్యూ అధికారులు వివరణ ఇవ్వకుండా మౌనం పాటిస్తున్నారని రైతులు ఆరోపించారు. అలాగే 1965 నుంచి 1975 వరకు నాగిళ్ల గ్రామానికి సంబంధించిన భూ రికార్డులు కనిపించడం లేదని, అవి ఎలా మాయమయ్యాయనే దానిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కోట్ల రూపాయల విలువైన భూములకు సంబంధించిన రికార్డులు ట్యాంపరింగ్‌కు గురయ్యాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శించారు.భూ రికార్డుల ట్యాంపరింగ్ ఆరోపణలపై ఇబ్రహీంపట్నం ఆర్డీఓ తక్షణమే సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరూ కలిసి మాడ్గుల తహసీల్దార్ కార్యాలయం, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## శంకర్‌పల్లి-మర్పల్లి రహదారికి

# 43 కోట్ల మంజూరు..

### వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కా శెట్టి చంద్రమోహన్



**క్రైమ్ మిర్రర్ - శంకర్‌పల్లి**శంకర్‌పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల శంకర్‌పల్లి--మైతప్‌ఖాన్‌గూడ రహదారి దుస్థితిపై బీఆర్‌ఎస్ నాయకులు చేపట్టిన నిరసనకు ప్రతిస్పందనగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేకూర్త గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, శంకర్‌పల్లి నుంచి మర్పల్లి వరకు రహదారి అభివృద్ధి పనుల కోసం 43 కోట్లు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తయ్యాక త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రహదారి అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. పదేళ్లపాటు బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఈ రహదారి సమస్య ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి గ్రామానికి 10 నుంచి 20 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, ప్రకాశ్ గుప్తా, షేరీ అనంత్ రెడ్డి, కాశెట్టి చంద్ర మోహన్, పార్సీ బాలకృష్ణ, రఘునదన్ రెడ్డి,బొల్లారం ప్రశాంత్ రెడ్డి ,ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






క్రైమ్ మిర్రర్

## ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

### రాష్ట్ర బీసీ సంఘం జే ఏ సి ఛైర్మెన్ ముద్దగాని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో



**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,జులై 27;** ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం జేఏసీ చైర్మన్ ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన సేవలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ ఎల్‌బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం అన్నదాన సేవను విజయవంతంగా నిర్వహించిన సతీష్ కుమార్ గౌడ్ ను స్థానికులు అభినందించారు.

## ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,జులై 27;** ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రెండు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మొదటగా, ఓ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 800 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందంగా అల్పాహారం స్వీకరించి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం, ఓ పేద పిల్లల పాఠశాలలో సుమారు 250 మంది చిన్నారులకు అల్పాహారం అందజేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. చిన్నారులందరూ కలిసి ఎమ్మెల్యేకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాలను కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్ నాయకత్వంలో సమితి అధికారులు, సభ్యులు సమిష్టిగా నిర్వహించి విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజ సేవకు ఆసక్తి ఉన్న దాతలు, సేవాభిలాషులు కృష్ణ గోపాల్ సేవా సమితి ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం లి8106876999లి మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# కేంద్ర అభివృద్ధి నిధులతోనే గ్రామాల ప్రగతి

### తుమ్మల మురళీధర్ రెడ్డి అనంతారం గ్రామంలో బీజేపీ ప్రవాసి యోజన సమావేశం... బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, కొత్త కమిటీల ఏర్పాటు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 27 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రవాసి యోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ నంబర్లు 238, 239 పరిధిలో సమావేశాలు నిర్వహించి, బూత్ కమిటీలను పునర్వ్యవస్థీకరించి నూతన కమిటీలను ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, "అనంతారం గ్రామానికి వచ్చే ప్రతి రూపాయి అభివృద్ధి నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకమైన, అవినీతి రహిత, ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోంది" అని పేర్కొన్నారు.అనంతరం బీఎల్‌వోలు , బీఎల్‌ఏ-2 లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చడం, పార్టీ సంస్థాగత బలోపేతంపై సమగ్రంగా చర్చించారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.తదుపరి గుండాల గ్రామంలో బీజేపీ కార్యకర్త మహేష్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, మండల ఇంచార్జ్ గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ తోటకూరి శ్రీకాంత్, బీజేపీ సీనియర్ నాయకులు కొరారి రుద్రయ్య, బూత్ అధ్యక్షుడు ఇట్టబోయిన రమేష్, గుర్రం వెంకటరెడ్డి, జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### వైద్య సిబ్బందికి డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశం



**మంచిర్యాల, జులై 27 (క్రైమ్ మిర్రర్)** వర్షాకాలంలో సీజనల్, కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన వైద్యాధికారుల సమీక్షా సమావేశంలో ఆయన వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, వర్షాకాలంలో నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు మండల అధికారులు, గ్రామ పంచాయతీలు, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గర్భిణుల వివరాలను మాతా-శిశు సంరక్షణ పోర్టల్‌లో వంద శాతం నమోదు చేసి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని సూచించారు. యూ-విన్, ఈ-ఔషధ, టెలీ-మానస్ పోర్టళ్లలో నమోదును పూర్తి చేయడంతో పాటు జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పోర్టబుల్ ఎక్స్‌రే సేవలను వినియోగించి రోగులను గుర్తించాలని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటిస్తూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించి మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, 30 ఏళ్లు పైబడిన వారికి బీపీ, మధుమేహ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించాలని ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అరుణశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సీహెచ్ఓ కాకిరాల వెంకటేశ్వర్లు, డీడీఎం ప్రవళిక, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# త్రో బాల్ పోటీల్లో ఉరుమడ్ల మహిళల సత్తా- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామోత్సవంలో భాగంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ కళాశాలలో జిల్లా స్థాయి మహిళా త్రో బాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మహిళల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి, రెండవ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన క్రీడాకారులు హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి త్రోవాల్ పోటీలలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా ఉరుమడ్ల సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన క్రీడాకారులు తమ ప్రతిభతో ఉరుమడ్ల పేరును జిల్లా స్థాయిలో నిలబెడుతున్నందుకు చాలా గర్వంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందిస్తాయి అని. క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలను కూడా సొంతం చేసుకోవచ్చు.అని అన్నారు. అంతేకాకుండా క్రీడాకారులకు సొంత ఖర్చులతో జెర్సీలను బహూకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్' జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు, వార్డు మెంబర్లు గంగాపురం రాము, వెలిమినేటి హరిప్రసాద్, మెడబోయిన స్వాతి శ్రీను, బోయ సుష్మిత, మహిళ క్రీడాకారులు మాధగోని నాగమణి, కోరబోయిన పుష్పలత, మర్రి కల్పన, సాగర్ల వైష్ణవి, ఈర్ల నవ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ సత్యాన్ని కలిసిన యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల

## యరుగండ్లపల్లి అభివృద్ధికి సహకరిస్తా-ఎమ్మెల్సీ నెల్లికంటి



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** సీపీఐ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్, వల్లంల సంతోష్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ యాదవ్ ఎమ్మెల్సీకి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రజా ఉద్యమాల్లో చేసిన సేవలు, సీపీఐ పార్టీ బలోపేతానికి అందించిన విశేష కృషి, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన పోషిస్తున్న పాత్రను, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఈ సందర్భంగా కొనియాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్న నాయకుడు ఎమ్మెల్సీ సత్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి సొంత నిధులు సైతం ఖర్చు చేస్తున్న, సంతోష్ యాదవ్ ను ఆయన అభినందించారు..యరుగండ్లపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనుల కోసం, ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సిన నిధుల విషయంలో, తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. ఎమ్మెల్సీ ఇచ్చిన హామీలతో యరుగండ్లపల్లి గ్రామ అభివృద్ధికి, మరింత ఊతం లభిస్తుందనే ఆశాభావాన్ని సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ వ్యక్తం చేశారు.

# ఆపదలో అండగా.. పేద కుటుంబాలకు భరోసాగా నిలిచిన గుండాల ఉప సర్పంచ్!

## అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలకు బియ్యం బ్యాగుల అందజేత.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా సేవా కార్యక్రమం



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో , జూలై 27 (క్రైమ్ మిర్రర్):** ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని మరోసారి చాటిచెప్పారు గుండాల గ్రామ ఉప సర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొడపర్తి లక్ష్మయ్య, నాసు సుకమ్మ కుటుంబాలను పరామర్శించి,వారి కుటుంబాలకు బియ్యం బ్యాగులను అందజేసి ఆపదలో అండగా నిలిచారు.బాధలో ఉన్న కుటుంబాలను ఓదార్చుతూ, కష్టకాలంలో సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను గుర్తించి అవసరమైన ప్రతి కుటుంబానికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమం స్థానికుల్లో ప్రశంసలు అందుకుంది.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్, జిల్లా కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నెపర్తి ప్రమోష్, మైస రమేష్, పల్లపు శ్రీను, ఎలికట్టి ఐలయ్య, దేవనబోయిన శోభన్ బాబు, ఎలికట్టి ప్రశాంత్, పండుగ ఉపేందర్, సోషల్ మీడియా కన్వీనర్ గోపాల్ దాస్ మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, బియ్యం పంపిణీ







**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,జులై 27;** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ యువ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి (పీ.ఎం.ఆర్. రాజు) ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించి వారికి చీరలు, బియ్యం అందజేశారు. అదేవిధంగా ఎస్.ఎఫ్.ఐ. సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని వివిధ వర్గాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంతుల రాజారెడ్డి, చేర్కు ప్రశాంత్ గౌడ్, తూర్పటి చిరంజీవి, సతీష్ యాదవ్, పల్లె సీతారాములు, కోలన్ చంద్రశేఖర్ అజాద్, శిల్పా రెడ్డి, అనంతుల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నరేందర్ గౌడ్, చిత్రాల జగదీష్, రమేష్ రాజు, శంకర్, రాహుల్, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, వెంకటరమణ, నరేష్‌తో పాటు అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఎమ్మెల్యేను కలిసిన చిన్నకాపర్తి గ్రామస్తులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పిలాయిపల్లి కాల్వ ద్వారా వచ్చే నీటిని పెద్దకాపర్తి పెద్ద చెరువు నుంచి చిన్నకాపర్తి గ్రామంలోని చెరువులకు తరలించేందుకు అవసరమైన కాలువను నిర్మించాలని కోరుతూ చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు సోమవారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. పిలాయిపల్లి కాల్వ నీరు చిన్నకాపర్తికి చేరేలా కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, కాలువ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బెల్లంకొండ రఘుగౌడ్, చంద్రారెడ్డి, మెట్టు వెంకటేశం, బెల్లంకొండ కృష్ణయ్య, బెల్లంకొండ నరసింహ, జాన్, బెల్లంకొండ గోపాల్, బెల్లంకొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కె.వి కరెంటు స్తంభాలు ఏర్పాటు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామపంచాయతీకి దశమి ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధుల కింద గ్రామంలోని లెవెన్ కె.వి కరెంటు స్తంభాలు గ్రామ మధ్య నుండి ఉండడంతో 30 సంవత్సరాలుగా పలుమార్లు వర్షాలు పడ్డప్పుడు షాక్ సర్కిల్ జరుగుతున్న దృశ్యాన్ని నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం తెలియజేయగా వారు కంపెనీ దృష్టికి తీసుకెళ్లగా వారు 8 లక్షల రూపాయల తో షిఫ్టింగ్ లైన్ వేయడానికి ముందుకు వచ్చినారు. ప్రభుత్వ విప్ వేముల వీరేశం మరియు కంపెనీ యజమానియానికి మా గ్రామ ప్రజల పక్షాన పాలకవర్గ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం వారి వెంట ఉప సర్పంచ్ ఓర్సు సైదులు జల ప్రశాంత్ తెలుసూరి నరసింహ పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య కంపెనీ ఇచ్చారు సురేష్, శ్రీకాకుళం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకంభావి తండా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా రామావత్ రాజు నాయక్ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం, జూలై 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెంకం భావి తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం సర్పంచ్ వసంత బాలు నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు రామావత్ రాజును ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామావత్ రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అన్నారు. నా ఎన్నికలు సహకరించిన సర్పంచ్ వసంత బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కరంటోతు విజయభాస్కర్,కరంటోతు రవి,కార్యదర్శి హతీరామ్, కార్యదర్శి కరంటోతు రమేష్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొని రామావత్ రాజుకు అభినందనలు,తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని నార్కెట్ పల్లిలో మహాధర్నా

### విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9, ఆర్ఆర్ యాక్ట్‌ను రద్దు చేయాలి

### ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు



**నార్కెట్ పల్లి, జూలై 27(క్రైమ్ మిర్రర్):** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో నార్కెట్ పల్లి లో మహాధర్నా విద్యార్థి నాయకులకు పోలీసులకు తోపులాట ఏకధాటిగా విద్యార్థులపై దాడి చేసిన పోలీసులు బస్సుల పైకెక్కి నినాదాలు చేసిన విద్యార్థి నాయకులు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, ఆధ్వర్యంలో జరిగిన ధర్నా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, బిఆర్ఎస్ నాయకులు అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు. నార్కెట్‌పల్లిలో మహాధర్నా రాస్తారోకో చేశారు విద్యార్థులు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి,వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్రంలో ఎలాంటి మార్పు లేదు హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను తుంగలోకి తొక్కి ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని బెదిరిస్తుంది ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికి స్తామని హెచ్చరిస్తున్నాం.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, పాలకూరి రమేష్, డెక్కంటి గణేష్ చిలువేరు సిలువేరు నాగరాజు, పి సర్వయ్య గౌడ్,కారంపూడి సాయి, తేజ, మహేష్, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డి కోలుకోవాలని పూజలు

**క్రైమ్ మిర్రర్,మంగపేట** హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మండలంలోని పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ఆదేశాల మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజాసేవలోకి రావాలని మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి కృష్ణ, జిల్లా యువ నాయకులు బాడిశ నాగరమేష్,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మల్లూరు దేవస్థానం మాజీ చైర్మన్ నూతలకంటి ముకుందం, సింగిల్ విండో డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు ఉద్యమకారులు చిలకమర్రి రాజేందర్, గాదె శ్రీనివాసాచారి,ఎస్.కె. కుర్బాన్ అలీ, నూనె లింగయ్య, చీకుర్తి సుధాకర్, యాదమ్మ రాజయ్య,మండల మాజీ యూత్ అధ్యక్షుడు గుమ్మల వీరస్వామి చక్రధరి గూడ వాసుదేవమూర్తి, గుడిసె నాగేశ్వరరావు, మండల మాజీ మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్‌అధ్వర్యంలో మల్లారెడ్డిగూడెం పాఠశాల విద్యార్థులకు కుర్చీలు అందజేత




**సంస్థాన్ నారాయణపూరశీ, జూలై 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల మల్లారెడ్డిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కుర్చీలు అందజేశారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యుల సేవా భావాన్ని అభినందించి, విద్యార్థుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు గంట నవీన్ , కడ్తల గోపి , వీరమల్ల వేణు, బాతరాజు లాలూ , నర్రీ మహేష్,పందుల నాగరాజు , గుండ్లపల్లి శివ , వీరమల్ల బన్నీ , నర్రీ నవీన్ , నర్రీ రాజు , నర్రీ చందూ దోంతరగోనీ చంటి తదితరులు పాల్గొన్నారు...

## కేంద్ర అభివృద్ధి నిధులతోనే గ్రామాల ప్రగతి - తుమ్మల మురళీధర్ రెడ్డి

### అనంతారం గ్రామంలో బీజేపీ ప్రవాసి యోజన సమావేశం... బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, కొత్త కమిటీల ఏర్పాటు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 27 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రవాసి యోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ నంబర్లు 238, 239 పరిధిలో సమావేశాలు నిర్వహించి, బూత్ కమిటీలను పునర్వ్యవస్థీకరించి నూతన కమిటీలను ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, “అనంతారం గ్రామానికి వచ్చే ప్రతి రూపాయి అభివృద్ధి నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకమైన, అవినీతి రహిత, ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోంది” అని పేర్కొన్నారు.అనంతరం బీఎల్‌వోలు , బీఎల్‌ఏ-2 లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చడం, పార్టీ సంస్థాగత బలోపేతంపై సమగ్రం గా చర్చించారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.తదుపరి గుండాల గ్రామంలో బీజేపీ కార్యకర్త మహేష్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, మండల ఇంచార్జ్ గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ తోటకూరి శ్రీకాంత్, బీజేపీ సీనియర్ నాయకులు కొతారి రుద్రయ్య, బూత్ అధ్యక్షుడు ఇట్టబోయిన రమేష్, గుర్రం వెంకటరెడ్డి, జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా కడారి మహేష్ యాదవ్ ఎన్నిక

### పెద్దపడిశాల యువకుడికి కీలక బాధ్యతలు

### రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఆయిలేష్ యాదవ్ నియామక ఉత్తర్వులు జారీ



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 27( క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి చెందిన కడారి మహేష్ యాదవ్ యాదవ చైతన్య వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఆయిలేష్ యాదవ్ అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు.యాదవ సామాజిక వర్గ ఐక్యత, యువతలో చైతన్యం, సంఘం బలోపేతం లక్ష్యంగా కడారి మహేష్ యాదవ్‌కు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా కడారి మహేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఆయిలేష్ యాదవ్‌తో పాటు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా యాదవ చైతన్య వేదికను మరింత బలోపేతం చేస్తూ, యాదవుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కడారి మహేష్ యాదవ్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులవడం పట్ల పెద్దపడిశాల గ్రామ ప్రజలు, యాదవ సంఘ నాయకులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగర్‌గూడ ప్రభుత్వ బడిలో 'మహేందర్ అన్న విద్యకానుక' పంపిణీ

## విద్యా సామగ్రితో మెరిసిన చిన్నారుల కళ్లు!




**క్రైమ్ మిర్రర్, షాబాద్:** విద్యతోనే ప్రగతి సాధ్యమని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును నిర్మించే శిల్పులని నాగర్‌గూడ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. షాబాద్ మండలంలోని నాగర్‌గూడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ సమక్షంలో "మహేందర్ అన్న విద్యకానుక" అనే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, షూస్, టై, బెల్టులు మరియు ఇతర విద్యా సామగ్రిని ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ స్వరూప మాట్లాడుతూ... విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బడికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా తక్షణమే పరిష్కరిస్తానని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బండ శ్రీకాంత్ గౌడ్ (కిట్టు), ఉప సర్పంచ్ గుర్రం వేణుగోపాల్, మాజీ సర్పంచ్ ఈదుల కృష్ణ గౌడ్, ఈదుల సుధాకర్ గౌడ్, వార్డు సభ్యులు అప్సర్, మహిపాల్, క్రాంతి కుమార్, గ్రామ పెద్దలు రావుల లింగయ్య, రావుల పరమేష్, టేకులపల్లి సత్తయ్య, ఆబేద్, ముక్తార్‌తో పాటు గ్రామ యువకులు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుండాల దవాఖానకు 22 ఏళ్లుగా రాత్రి తాళం..!

### 24 గంటల వైద్య సేవలు ఎక్కడ..?
### ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
### ఆసుపత్రి ఎదుట సీపీఎం ఆందోళన - హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 27 (క్రైమ్ మిర్రర్):** గుండాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 22 ఏళ్లుగా 24 గంటల వైద్య సేవలు నిలిచిపోవడం మండల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని సీపీఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకప్పుడు రాత్రింబవళ్లు ప్రజలకు వైద్య సేవలు అందించిన ప్రభుత్వ దవాఖాన నేడు వైద్యులు, సిబ్బంది కొరతతో నామమాత్రంగా మారిందని ఆరోపించింది. అత్యవసర సమయంలో చికిత్స అందక పేద ప్రజలు దూర ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసింది. సీపీఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం గుండాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిర్వహించిన నిరసనలో జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ, పల్లె దవాఖానాల్లో వైద్యులు, మందులు, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఇచ్చిన హామీలు 30 నెలలు గడిచినా అమలు కాలేదని మండిపడ్డారు. గుండాల మండలంలోని మాసానిపల్లి, అంబాల, సీతారాంపురం, రామారం పల్లె దవాఖాన భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఫార్మాసిస్టు, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, అటెండర్, నైట్‌వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేసి, ఆసుపత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, ప్రయోగశాల సేవలు, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. "ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేదల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇకనైనా స్పందించి గుండాల దవాఖానలో వెంటనే 24 గంటల వైద్య సేవలు పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం" అని మద్దెపురం రాజు హెచ్చరించారు. నిరసన అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల అంజయ్య, బత్తిని బిక్షం, మాదరబోయిన శ్రీను, ఎనగందుల పెద్దస్వామి, సాలమ్మ, రాజు, జెన్నయ్య, సత్తయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాన కోసం గ్రామమంతా ఒక్కటైంది..!

## బొడ్రాయికి నీరు పోసి ప్రత్యేక పూజలు చేసిన పాచిల్ల గ్రామస్తులు

పంటల కోసం పరితపిస్తున్న రైతులు..
వాన కోసం బొడ్రాయి వద్ద మొక్కులు..!
ఆకాశం వైపు ఆశగా చూపులు.. బొడ్రాయి వద్ద వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు..!





**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 27 (క్రైమ్ మిర్రర్):** మండలంలోని పాచిల్ల గ్రామంలో వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న నేపథ్యంలో గ్రామస్తులు సంప్రదాయ ఆచారాన్ని అనుసరిస్తూ బొడ్రాయికి నీరు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామమంతా ఒక్కటై వానదేవుడిని ప్రార్థిస్తూ మంచి వర్షాలు కురవాలని, చెరువులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లంశెట్టి మహేష్, ఉపసర్పంచ్ పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు."వానలే రైతుకు ప్రాణం... ప్రకృతి కరుణించాలంటూ పాచిల్ల గ్రామం మొత్తం ఒకే స్వరంతో ప్రార్థనలు చేసింది."

## శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి - ఎస్ఎఫ్ఐ

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 27(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సురేష్ రెడ్డి ని కలిసి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ, చౌటుప్పల్‌లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతోందని ఆరోపించారు. ప్రభుత్వం నిర్దేశించిన పరిమితికి మించి విద్యార్థులను చేర్చుకుంటూ, అనుమతించిన సీట్ల కంటే అధిక సంఖ్యలో అడ్మిషన్లు నిర్వహిస్తున్న పరిస్థితి



ఉందన్నారు.అదేవిధంగా యూనిఫాం, పుస్తకాలు మరియు ఇతర వస్తువుల పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి సుమారు ?20,000 వరకు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేక తరగతుల పేరుతో కూడా విద్యార్థులపై అదనపు ఒత్తిడి, వేధింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద విద్యార్థులకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత సీట్లను కళాశాల అమలు చేయడం లేదని, అర్హులైన విద్యార్థులకు ఎలాంటి ఉచిత ప్రవేశాలు కల్పించడం లేదని ఆరోపించారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, అలాగే అధిక ఫీజుల వసూళ్లను నిలిపివేసి పేద విద్యార్థులకు చట్టబద్ధంగా 25 శాతం ఉచిత సీట్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని ఎస్ఎఫ్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సురవి అరవింద్ పోలేపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

క్రైమ్ మిర్రర్

# ఎయిమ్స్ బిబినగర్ - సిఎమ్ఎఫ్ఎమ్, ఇఎన్టి విభాగాలచే మొబైల్ మెడికల్ యూనిట్ శిబిరం

**ఆత్మకూరు(ఎం),జూలై27/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు (ఎం)మండలం మోరిపిరాలలో గ్రామంలో ఉచిత మొబైల్ మెడికల్ యూనిట్ (ఎమ్ఎమ్యు) ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరాన్ని ఎయిమ్స్ బిబినగర్‌కు చెందిన కమ్యూనిటీ ‌ ఫ్యామిలీ మెడిసిన్ (సిఎమ్ఎఫ్ఎమ్) విభాగం మరియు ఇఎన్టి విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ శిబిరంలో మొత్తం 80 మంది రోగులను పరీక్షించి, చికిత్స అందించారు. ఈ శిబిరంలో అందించిన సేవలలో ఇఎన్టి నిపుణులచే క్లినికల్ పరీక్ష మరియు కౌన్సెలింగ్‌తో తల మరియు మెడ క్యాన్సర్ల స్క్రీనింగ్, మానని నోటి పుండ్లు, నోటి కుహరంలో తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు, మింగడంలో ఇబ్బంది మరియు నిరంతర గొంతు బొంగురు వంటి సాధారణ హెచ్చరిక సంకేతాలపై నోటి క్యాన్సర్ గురించి ఆరోగ్య ప్రసంగం, మరియు ప్రమాద కారకాలుగా పొగాకు మరియు వక్కపలుకుల వాడకంపై కౌన్సెలింగ్ ఉన్నాయి. హాజరైన వారందరికీ రక్తపోటు (బిపి) మరియు రాండమ్ బ్లడ్ షుగర్ (ఆర్బీఎస్) పరీక్షలతో కూడిన సాధారణ ఆరోగ్య తనిఖీతో పాటు, మధుమేహం మరియు అధిక




రక్తపోటు వంటి అంటువ్యాధులు కాని వ్యాధుల (ఎన్సీడిల) కోసం స్క్రీనింగ్ నిర్వహించబడింది. క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు, ఎన్సీడిల నివారణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై ఆరోగ్య విద్య మరియు అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. తదుపరి మూల్యాంకనం మరియు నిర్వహణ అవసరమైన రోగులను ఫాలో-అప్ సంరక్షణ కోసం ఎయిమ్స్ బిబినగర్‌కు రిఫర్ చేయడం జరిగింది. గ్రామీణ సమాజాలకు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం మరియు సాధారణ వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించడాన్ని ప్రోత్సహించడం ఈ శిబిరం యొక్క లక్ష్యం. మోరిపిరాల నివాసితులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని అభినందించారు. ఈ శిబిరాన్ని ఎయిమ్స్ బిబినగర్‌లోని సిఎంఎఫ్ఎం జవీఖీవీ మరియు ఇఎన్టీ విభాగాల అధ్యాపకులు, రెసిడెంట్లు మరియు సిబ్బందితో పాటు ఎంఎంయు బృందం సమన్వయం చేసింది. ఈ కార్యక్రమశీలో గ్రామ సర్పంచ్ అంబోజు ధనమ్మ శంకరయ్య,గ్రామ ప్రజలు,వైద్య సిబ్బంది,గ్రామ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## అభినయ్ గౌడ్ నాయకత్వంలో బీజేవైఎంను బలోపేతం చేయాలి? డా.మల్గారి వైభవ్ రెడ్డి ఆకాంక్ష

### నూతన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడికి ఘనంగా శుభాకాంక్షలు

**క్రైమ్ మిర్రర్, చేవెళ్ల:** నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్ నాయకత్వంలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బీజేవైఎంను మరింత బలోపేతం చేయాలని, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను యువతకు చేరువ చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.మల్గారి వైభవ్ రెడ్డి పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా బీజేవైఎం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అభినయ్ గౌడ్‌ను సోమవారం చేవెళ్లలో డా. వైభవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంస్థాగత బలోపేతంపై పలు కీలక సూచనలు చేశారు. యువతను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో పార్టీ కార్యక్రమాలను చురుకుగా తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ఇంద్రసేనారెడ్డి, అగ్రపల్లి అశోక్, అభిశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి, వడ్డే గణేష్, గోవర్ధన్, మరియు బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ పాగ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్ల నియామకం



**ఆత్మకూరు(ఎం),జూలై27/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలాగందుల మహేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజు వివిధ గ్రామాల సోషల్ మీడియా కన్వీనర్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ధసాని సిద్ధులు,ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడె నగేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ భాషా బోయిన పద్మ పాపయ్య,జిల్లా కార్యదర్శి తవిటి నర్సి రెడ్డి, ఓబీసీ సెల్ మండలాధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. 1. ఆత్మకూరు(ఎం)రాచమల్ల ప్రసాద్ ,ఆలేటి నరసింహ; 2. పల్లె పహాడ్ -గజ్జెల్లి పరమేష్; 3. పారుపల్లి- అన్నేబోయిన సాయిబాబా ;4. సారగాండ్లగూడెం -శ్రీనివాస్ రెడ్డి; 5. రాయపల్లి -జెట్ట రవి;6. సర్వేపల్లి- పంది మల్లేశం; 7. తిమ్మాపురం -కోసన మల్లేశం;8. మొరిపిరాల -గుణగంటి ప్రశాంత్; 9.మోదిగుంట -సోలిపురం ఉపేందర్ రెడ్డి; 10.కాల్వపల్లి- పలసం మహేష్;11.సింగారం -దేవరపల్లి సురేందర్ రెడ్డి; 12.కొరటికల్ - కట్టెకొల రమేష్; 13.పల్లెర్ల -సంగపాక సతీష్; 14.లింగరాజుపల్లి - ఇర్రి సురేష్ ;15.తుక్కాపురం- శనిగరం నవీన్;16.రహీం ఖాన్ పెట్ -బూడిద విజయ్;17. పోతిరెడ్డిపల్లి -మోహన్ రెడ్డి; 18. ఖప్రాయపల్లి - బండ కృష్ణ;19. టీ రేపాక -సిరిపురం పరుశరాములు;20. ఉప్పలపహాడు -లోడే భానుచందర్; 21. మోదుబాయి గూడెం - వట్టెపు ప్రశాంత్;22. పుల్లాయిగూడెం -చిన్నబోయిన మహేష్; 23. కూరెళ్ళ- మచ్చ గిరి; 24. రాఘవాపురం- కాటం మధు; 25. నరసాపురం -ఏనుగుల ఉప్పలయ్య; 26. దుప్పల్లి -పలసం స్వామి లు నియామకం అయ్యారు.

# తిమ్మాపురం గ్రామంలో పనుల గుర్తింపు కోసం గ్రామ సభ

**ఆత్మకూరు(ఎం),జులై 27/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ కోసన లక్ష్మికిష్టయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం వీబీజీ రామ్ జీ పథకం క్రింద ఊరికోక ఊట కుంట, ప్రతి రైతుకు ఫారం పండ్ లు,మరియు గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు(మేజిక్ సోక్ పిట్ )ఏర్పాటు చేయాలని గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ నూతనంగా గ్రామ పంచాయతీ తరుపున ఏర్పాటు చేసిన ఫారమ్ పండ్ ను పరిశీలించడం జరిగింది. మరియు నూతనంగా నిర్మాణమైన ఇండ్లు మరియు ఇతర ఇంకుడు గుంతలు లేని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించడంతోపాటు సోమవారం రోజు దాదాపు 20 ఇంకుడు గుంతలకు ముగ్గు పోసి పనులు ప్రారంభించడం జరిగింది.ఇంకుడు గుంతలు నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని మురికి నీరు నిల్వ కాకుండా ఉండడంవల్ల అంటు రోగాలు ప్రబలకుండా




ఉంటాయని కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఇంకుడు గుంతకు 6500/- చెల్లిస్తుంది. కావున ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీకి సహకరించాలని తెలియజేయడం జరిగింది. అనంతరం ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డుమెంబర్లు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఉపసర్పంచ్ బట్టు మహేష్, వార్డు సభ్యులు తుమ్మల మహేందర్ రెడ్డి,కోసన మమత, జీపీఓ సంజీవ,ఎఫ్ఏ ఎన్.రవిందర్ రెడ్డి,వీవోఏ ఎన్ సరిత, అంగన్వాడీ టీచర్ బి. వైష్ణవి, ఆశకార్యకర్త ఆర్. రజిత,కారోబార్ కె మచ్చగిరి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు కోసన కిష్టయ్య, కౌకుంట్ల మధుసుదన్ రెడ్డి, బొంత దుర్గయ్య, బొంత ఎల్లయ్య, బొంత లక్ష్మమ్మ, బొంత సుగుణమ్మ, తోట్పునూరి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రాచమల్ల ప్రసాద్ నియామకం

### నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన రాచమల్ల ప్రసాద్

**ఆత్మకూరు(ఎం),జూలై27/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నూతనంగా నియమించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంత రెడ్డికి,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డికి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధులుకి, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ కార్యక్రమాలు, తెలంగాణ ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని రాచమల్ల ప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణికి 98 దరఖాస్తులు
## ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు
## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**క్రైమ్ మిర్రర్, సూర్యాపేట** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 60 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 11,డిపిఓ 6, డి ఏం అండ్ హెచ్ ఓ 5, మిగిలిన 16 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ



**క్రైమ్ మిర్రర్, సూర్యాపేట** బాధితుల సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్య క్రమం నిర్వహిస్తున్నామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఖానాపూర్ గ్రామంలోనే పింఛన్ల పంపిణీ చేయాలి

## పోస్టాఫీస్ అధికారులకు బీఆర్ఎస్ నాయకుల వినతి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామ పింఛన్‌దారులకు ప్రస్తుతం గండిపేట్‌లో పింఛన్లు పంపిణీ జరుగుతుండటంతో వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఖానాపూర్ గ్రామంలోనే పింఛన్ల పంపిణీ చేపట్టాలని పోస్టాఫీస్ అధికారులకు గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని పింఛన్‌దారుల తరపున బీఆర్ఎస్ నాయకులు పెద్దపులి కిషన్ (కృష్ణ) ఆధ్వర్యంలో తలారి మహి కృష్ణ, డి. రవీందర్, ఆర్.దేవదాస్, సి.హెచ్.యాదయ్య, వై.ప్రకాష్ తదితర గ్రామస్థులు కలిసి ఎస్‌పీఎం గండిపేట్ కార్యాలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పింఛన్ పొందేందుకు ఖానాపూర్ నుంచి గండిపేట్ వరకు ప్రయాణించడం వృద్ధులకు, అనారోగ్యంతో ఉన్న వారికి భారంగా మారిందని తెలిపారు. గ్రామంలోనే పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే పింఛన్‌దారులకు సమయం, ప్రయాణ వ్యయం తగ్గి సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన పోస్టాఫీస్ అధికారులు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఖానాపూర్ గ్రామంలోనే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని వారు మరోసారి ప్రభుత్వాన్ని, పోస్టల్ శాఖను కోరారు.



## ఆత్మకూరు(ఎం)రైతు వేదికలో విత్తనమేలను ప్రారంభించిన వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**ఆత్మకూరు(ఎం),జూలై27/క్రైమ్ మిర్రర్:** విత్తనమేల- రైతు ముంగిట్లో నాణ్యమైన ఆరుతడి పంటల విత్తనాల లభ్యత ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనమేలని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆత్మకూరు(ఎం)వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంటను తగ్గించి అట్టి నీటితో ఆరుతడి పంటలు వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. అదేవిధంగా, ఆరుతడి విత్తనాలు అయినా కందులు, జొన్నలు, మినుములు మరియు పెసర్లు అదేవిధంగా గడ్డి జాతి పశు గ్రాస విత్తనాలు ఈ విత్తనమేలనందు పెట్టి రైతులు ఈ విత్తనమేలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి ధనలక్ష్మి , ఉప సర్పంచ్ నరేష్ వార్డ్ నెంబర్లు పాక్స్ డైరెక్టర్లు, మహిళా సంఘాలు , ఏపీవో, పంచాయతి సెక్రటరీ రైతు సోదరులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మీ రాజశేఖర్, అశోక్, వేణు ,మరియు డీలర్లు పాల్గొనడం జరిగింది.

## అబ్దుల్ కలాం ఆశయాలతో యువత ముందుకు సాగాలి
## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు




**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అధ్యక్షులు షేక్. యూసుఫ్ అధ్యక్షతన భారతరత్న, మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కలాం ఆశయాలు, మార్గదర్శకాలను అనుసరిస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు ,పూర్వ అధ్యక్షులు ఆర్. అంజయ్య, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, మూలగుండ్ల వెంకట్ రెడ్డి, సభ్యులు రుపావత్ బాలు, మహేంద్ర,, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాసాయిపేట రాజు మాదిగ జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు(ఎం)జూలై27/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయి పేట గ్రామానికి చెందిన రాజు మాదిగ జన్మదిన వేడుకలను రాయగిరిలోని యాదాద్రికి వెళ్లే శ్రీ లక్ష్మీ నర్సింహ్మ స్వామి కమాన్ వద్ద ఎమ్మార్పియస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో దండోరా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ దండోరా ఉద్యమంలో భవిష్యత్ లో రాజు మరింత పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ,గౌడ సంఘం నేత గడ్డమిది చంద్రం గౌడ్,బోయ లింగ స్వామి మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, గోసంగి పరమేష్ మాదిగ, ఆడెపు శ్రీనివాస్ మాదిగ, కందుల నర్సింగ్ రావు మాదిగ, బోయ కిరణ్ మాదిగ, పుల్లూరి రవి మాదిగ,సుధాకర్ మాదిగ, రవి మాదిగ, బొట్ల నవీన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**పేదల కోసం పాఠశాల, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి**

**ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూలై 27 (క్రైమ్ మిర్రర్) :**కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్--18లోని ప్రభుత్వ భూమిని సందర్శించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో సుమారు నాలుగు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని పేద ప్రజల ప్రయోజనాల కోసం కాపాడామని తెలిపారు. ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలతో పాటు స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ లక్ష్యంతో జీహెచ్‌ఎంసీ సహకారంతో రూ.50 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు కోట్ల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ భూమికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమిని పరిరక్షించే చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ స్థలంలో వీలైనంత త్వరగా పాఠశాల భవనాల నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలను నిర్మించాలని కోరారు. ఒకవేళ ప్రస్తుత ప్రభుత్వం సహకరించకపోతే, భవిష్యత్తులో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పాఠశాల భవనాలను తప్పకుండా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో రెవెన్యూ అధికారులు, హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా అధికారులు వ్యవహరించాలని హెచ్చరించారు. అదే సమయంలో చెరువుల పరిరక్షణ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న హైడ్రా కమిషనర్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, అయితే ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు లేదా చర్యలు తీసుకుంటే మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, జిలాని, నూర్ ఖాన్, మోయిజ్, రియాజ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ టి. నర్సింహా రాజుకు ఘన వీడ్కోలు

**బాలానగర్, జూలై 27 (క్రైమ్ మిర్రర్) :**బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లిన సీఐ టి. నర్సింహా రాజుకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలానగర్ సీఐ జి. ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని నర్సింహా రాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, బాలానగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు హాజీ మియా, సరిత రెడ్డి, వినోద్ కుమార్, ఇతర సిబ్బంది హాజరై నర్సింహా రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సుదీర్ఘకాలం సమర్థవంతంగా సేవలందించిన ఆయన విధి నిర్వహణను కొనియాడారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో బదిలీలు సహజమైన ప్రక్రియ అని, ఒక పోలీస్ అధికారి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ గౌరవప్రదంగా వీడ్కోలు పలకడం మంచి సంప్రదాయమని అన్నారు. గచ్చిబౌలి ట్రాఫిక్ విభాగంలోనూ అదే అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ టి. నర్సింహా రాజు మాట్లాడుతూ, బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన కాలంలో ఉన్నతాధికారులు, సహోద్యోగులు అందించిన సహకారం తనకు ఎంతో ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తనకు అండగా నిలిచిన ప్రతి పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆ అనుభవాలను అందరితో పంచుకున్నారు.

# బాలానగర్‌లో ఘనంగా "ది న్యూ బ్రెజ్జా - ఎస్‌యూవీలకు చక్రవర్తి" ఆవిష్కరణ

**మారుతి సుజుకి వరుణ్ మోటార్స్ గ్రాండ్ లాంచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్**

**అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలతో వినియోగదారుల మనసు గెలుచుకునే వాహనమిదేనని ప్రశంస**



**కూకట్ పల్లి, జూలై 27 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని మారుతి సుజుకి వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ది న్యూ బ్రెజ్జా - ఎస్‌యూవీలకు చక్రవర్తి" గ్రాండ్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై నూతన బ్రెజ్జా కారును ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసిన బండి రమేష్ మాట్లాడుతూ భారత ఆటోమొబైల్ రంగంలో మారుతి సుజుకి సంస్థ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకొని అత్యుత్తమ నాణ్యతతో కూడిన వాహనాలు, సేవలను అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ మేరకు కాలాను గుణంగా వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం, అత్యున్నత భద్రతా ప్రమాణాలు, ఆధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన బ్రెజ్జా వాహనం మార్కెట్లో విశేష ఆదరణ పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహన రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రజల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్న ఆయన, నాణ్యమైన సేవలు, వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న వరుణ్ మోటార్స్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.సి. రాజు, జనరల్ మేనేజర్ కృష్ణ, సహాయ జనరల్ మేనేజర్ ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి పాల్గొని నూతన బ్రెజ్జా ప్రత్యేకతలను వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, పుష్పా రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, కలికోట బాలరాజు, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, గంధం రాజు, మధు, రాము, వాసు, క్రాంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన బ్రెజ్జా ఆవిష్కరణ సందర్భంగా షోరూమ్‌లో సందడి నెలకొనగా, వాహన ప్రియులు, వినియోగదారులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన మోడల్ విశేషాలను ఆసక్తిగా పరిశీలించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## అయోధ్య నగర్ ప్రధాన రహదారిపై చెత్తకుప్పలను తొలగించండి



**కుత్బుల్లాపూర్, జూలై 27 (క్రైమ్ మిర్రర్):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు అయోధ్య నగర్ మెయిన్ రోడ్డుపై గార్బేజ్ లిఫ్టింగ్ పాయింట్ వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కోరుతూ స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా చెత్త తీయకపోవడంతో చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోవడంవలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వెంట వెంటనే చెత్తను తొలగించకపోవడం వలన దోమలు అధికమయ్యాయని మలేరియా ,డెంగ్యూ లాంటి అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అంటు వ్యాధులకు తోడు చెత్తదుర్గంధంతో స్థానికంగా నివసించే ప్రజలు ఇళ్లల్లో ఉండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నందున అధికారులు ముందు జాగ్రత్తగా ఇక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించి అంటువ్యాధులు సోకకుండా కాపాడాలని స్థానిక ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.